# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 353, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం -26 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## పహల్గామ్ లో సైనికులను ఎందుకు మోహరించలేదన్న విపక్షాలు...

### కేంద్ర ప్రభుత్వ సమాధానం ఇదే!



పహల్గామ్ ఉగ్రదాడిపై కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం. రక్షణ, హోం మంత్రుల ఆధ్వర్యంలో భేటీ... దాడి జరిగిన బైసరన్‌లో భద్రత లేకపోవడంపై ప్రతిపక్షాల ప్రశ్నలు

## రేవంత్‌రెడ్డికి హైకోర్టులో స్వల్ప ఊరట



- రేవంత్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా
- నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసును కొట్టేయాలని ఆయన పిటిషన్ దాఖలు

## ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ కన్నుమూత



- బెంగళూరులో తన నివాసంలో తుదిశ్వాస విడిచిన కస్తూరి రంగన్
- 1994 నుంచి 2003 వరకు ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు



## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పంద చర్చలు ప్రారంభం

- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం చర్చలు ప్రారంభం
- ట్రంప్ నుంచి సుంకాలపై కీలక వ్యాఖ్యలు
- భారత్ కొన్ని ఉత్పత్తులపై సుంకాలు తగ్గించనుందనే విషయం తన దృష్టికి వచ్చిందని వెల్లడి
- ఈ ఒప్పందం అమలవ్వడం వల్ల ఇరు దేశాల మధ్య వాణిజ్యానికి కొత్త దారులు తెరుచుకుంటాయి

# పహల్గాం ఘటన..

# కేంద్ర నిర్ణయానికి మద్దతిస్తాం

- ప్రధాని మోదీతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీలో భేటీ
- మే 2న అమరావతి పునఃప్రారంభ పనులకు ప్రధానిని సీఎం చంద్రబాబు ఆహ్వానం
- రూ. లక్ష కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టులకు మోదీతో శంకుస్థాపన చేయించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం



దిల్లీ: ప్రధాని మోదీతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీలో భేటీ అయ్యారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ.. కేంద్ర నిర్ణయానికి రాష్ట్రం మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం మే 2న అమరావతి పునఃప్రారంభ పనులకు ప్రధానిని సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. సుమారు రూ. లక్ష కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టులకు మోదీతో శంకుస్థాపన చేయించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రోడ్‌మ్యాప్ తయారు చేసింది. వెలగపూడి సచివాలయం వెనక అమరావతి పునఃప్రారంభ పనులకు ఏర్పాట్లు చేస్తున్నారు. దాదాపు 5 లక్షల మంది సభకు వస్తారని అంచనా వేస్తున్నారు. అదే రోజు రోడ్‌షో కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో దాదాపు 30 వేల మంది పాల్గొంటారని అంచనా. రూ.లక్ష కోట్ల పనుల ప్రారంభ సూచికగా ప్రధాని మోదీ.. పైలాన్‌ను ఆవిష్కరించ నున్నారు. ప్రధానితో భేటీ సమయంలో అమరావతి, ఏపీకి సంబంధించిన వివిధ అంశాలపై సీఎం చర్చించినట్లు తెలుస్తోంది.

## పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన




- సొంత నియోజక వర్గంపై పవన్ కల్యాణ్ దృష్టి
- 30 పడకల ఆసుపత్రిని మరింత అప్ గ్రేడ్
- మోదీ, చంద్రబాబు నాయకత్వంలో పిఠాపురంను మరింత అభివృద్ధి చేస్తామన్న పవన్

పిఠాపురం: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తన నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా, పిఠాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచుతూ చేపట్టిన నిర్మాణ పనులకు ఆయన నేడు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం 30 పడకలతో ఉన్న ఈ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయనున్నారు.

మిగతా..2లో

## సావార్కర్‌పై రాహుల్ వ్యాఖ్యలు..

# సుప్రీంకోర్టు సీరియస్

- సావార్కర్ బ్రిటీషర్ల దగ్గర పెన్షన్ తీసుకున్నట్లు రాహుల్ ఆరోపించారు
- స్వాతంత్ర్య సమరయోధుడైన సావర్కార్‌పై రాహుల్ వ్యాఖ్యలు బాధ్యతారహితంగా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది
- ఈ కేసులో జస్టిస్ దీపాంకర్ దత్తా, మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీ

### చేసిన వ్యాఖ్యలను కోర్టు



న్యూఢిల్లీ : వినాయక్ దామోదర్ సావార్కర్‌పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. ఆయన చేసిన వ్యాఖ్యలను కోర్టు తప్పుపట్టింది. సావార్కర్ బ్రిటీషర్ల దగ్గర పెన్షన్ తీసుకున్నట్లు రాహుల్ ఆరోపించారు. స్వాతంత్ర్య సమరయోధుడైన మిగతా..2లో

# భారత్ × పాకిస్థాన్...

## ఎవరి బలం ఎంత?

- పహల్గామ్ దాడితో భారత్, పాక్ దేశాల సైనిక సామర్థ్యంపై అందరి దృష్టి
- గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్-2025 తాజా నివేదికలో ఆసక్తికర అంశాలు
- ఆయుధ సంపత్తిలో పాక్ పై భారత్ దే పైచేయి




ఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ దేశాల సైనిక సామర్థ్యంపై అందరి దృష్టి నిలిచింది. 26 మంది అమాయకులను పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులను, వారి మూలాలను నిర్మూలించేందుకు భారత్ సైనిక చర్యకు దిగే అవకాశాలు కూడా ఉన్నాయి అనే వాదనలు వినిపిస్తున్నాయి.

మిగతా..2లో

## కమ్ముకొస్తున్న యుద్ధ మేఘాలు...

# పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి...

- ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు ప్రణాళికలు
- ప్రధాని మోదీ మాటిచ్చారు..
- సింధూ నదీ జలాల ఒప్పందం రద్దు
- అటారీ-వాఘా బోర్డర్ మూసివేత
- పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన, వెనక ఉండి సహకారం అందించిన అందర్నీ వదిలి పెట్టే ప్రసక్తే లేదు



ఢిల్లీ: జమ్ము కాశ్మీర్ అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన తర్వాత భారత ప్రభుత్వం ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమవుతోంది. ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. ఉగ్రదాడిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన, వెనక ఉండి సహకారం అందించిన అందర్నీ వదిలి పెట్టే ప్రసక్తే లేదని.. ఉగ్రవాదులను మట్టిలో కలిపే సమయం ఆసన్నమైందని హెచ్చరికలు జారీ చేశారు. ఈసారి అంతకుమించి.. దాయాది దేశం భారత్ పై దశాబ్దాలుగా యుద్ధకాండ కొనసాగిస్తూనే ఉంది. ఎన్నో ఏళ్ల నుంచి సరిహద్దుల గుండా అక్రమంగా చొరబడి కాల్పులకు పాల్పడుతూనే ఉన్నారు తీవ్రవాదులు. నిత్యం జమ్ముకాశ్మీర్ లో ఏదో ఒక అలజడి రేకెత్తుతూనే ఉంది. అయినా భారత ప్రభుత్వం మిగతా..2లో



### అమెరికా కోసమే మూడు దశాబ్దాలుగా ఈ దరిద్రపు పని చేస్తున్నామని చెప్పి...

నాలుక కరుచుకున్న పాకిస్థాన్ మంత్రి

## ఉగ్రవాదులకు మద్దతునివ్వడంపై పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా సంచలన వ్యాఖ్యలు

అమెరికా, పశ్చిమ దేశాలు, బ్రిటన్ కోసం ఇలాంటి పనులు చేశామని వ్యాఖ్య

## 48 గంటల్లో దేశాన్ని వీడాలి




- పాక్ జాతీయుల వీసా సస్పెన్షన్లు: సీఎంలతో మాట్లాడిన అమిత్‌షా..!
- భారత్‌లోని పాక్ జాతీయులను స్వదేశానికి పంపేందుకు కేంద్రం చకచక చర్యలు
- పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలి
- భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ

ఢిల్లీ: ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. మిగతా..2లో

## అమెరికా కోసమే మూడు దశాబ్దాలుగా ఈ దరిద్రపు పని చేస్తున్నామని చెప్పి... నాలుక కరుచుకున్న పాకిస్థాన్ మంత్రి

పాకిస్థాన్ : పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. ఉగ్రదాడులకు అమెరికాను లింక్ పెట్టి ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఉగ్రవాద సంస్థలకు నిధులు సమకూర్చడం, మద్దతు ఇవ్వడంలో పాకిస్థాన్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందా? అనే ప్రశ్నకు సమాధానంగా.. అమెరికా, పశ్చిమ దేశాల కోసం తాము 'డర్టీ వర్క్' (మురికి పని) చేశామంటూ అందరూ షాక్ కు గురయ్యే సమాధానం ఇచ్చారు.. బ్రిటన్‌కు చెందిన స్కై న్యూస్ ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత మూడు దశాబ్దాలుగా అమెరికా, పశ్చిమ దేశాలు, బ్రిటన్ కోసం పాకిస్థాన్ ఈ 'డర్టీ వర్క్' చేస్తూ వస్తోందని ఆసిఫ్ అన్నారు. ఇది తాము చేసిన పెద్ద 'తప్పిదం' అని, దానివల్ల పాకిస్థాన్ తీవ్రంగా నష్టపోయిందని ఆయన పేర్కొన్నారు. సోవియట్–ఆఫ్ఘన్ యుద్ధం సమయంలో, అలాగే 9/11 దాడుల తర్వాత అమెరికా నేతృత్వంలోని తాలిబన్ వ్యతిరేక యుద్ధంలో పశ్చిమ దేశాలతో చేరకుండా ఉండి ఉంటే పాకిస్థాన్ చరిత్ర ఎంతో గొప్పగా ఉండేదని అభిప్రాయపడ్డారు. కశ్మీర్‌లోని పహల్గామ్ విహారయాత్రకు వెళ్లిన 28 మంది అమాయక పౌరులను ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన నేపథ్యంలో పాక్ మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అమెరికా, పశ్చిమ దేశాల కోసం ఉగ్రవాదులకు మద్దతిచ్చామని ఆయన చెప్పడం గమనార్హం. అయితే ఆ వెంటనే ఆయన తన వ్యాఖ్యలను సరిదిద్దుకునే ప్రయత్నం చేశారు. ఏదో పొరపాటున ఈ మాటలు వచ్చాయని చెప్పారు.

## పహల్గామ్ లో సైనికులను ఎందుకు మోహరించలేదన్న విపక్షాలు... కేంద్ర ప్రభుత్వ సమాధానం ఇదే!

ఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య ప్రశ్నలు, సమాధానాల పర్వం నడిచింది. పాకిస్థాన్‌పై ప్రతీకార చర్యలను ప్రకటించిన మరుసటి రోజే, నిన్న సాయంత్రం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా ల ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీలో పహల్గామ్ ఉగ్రదాడి, ముఖ్యంగా దాడి జరిగిన ప్రదేశంలో భద్రతా లోపాలపై ప్రతిపక్షాలు కేంద్రాన్ని నిలదీశాయి. దాడి జరిగిన బైసరన్ ప్రాంతంలో భద్రతా దళాలను ఎందుకు మోహరించలేదన్నది ప్రతిపక్షాల ప్రధాన ప్రశ్నగా నిలిచింది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈ అంశాన్ని అధికారికంగా లేవనెత్తగా, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ సహా పలువురు నేతలు ఆయన వాదనకు మద్దతు పలికారు. ఉగ్రదాడికి ముందు ఆ నిర్దిష్ట ప్రదేశంలో భద్రతా సిబ్బంది లేకపోవడానికి గల కారణాలపై వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రతిపక్షాలు లేవనెత్తిన సందేహాలకు కేంద్ర ప్రభుత్వం తనదైన శైలిలో వివరణ ఇచ్చింది. సాధారణంగా ప్రతి సంవత్సరం జూన్‌లో ప్రారంభమయ్యే అమర్‌నాథ్ యాత్రకు ముందుగానే బైసరన్ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేస్తామని ప్రభుత్వం తెలిపింది. అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే యాత్రికులు మార్గమధ్యంలో బైసరన్‌లో విశ్రాంతి తీసుకుంటారని, ఆ సమయంలో యాత్రికుల భద్రత కోసం ఆ మార్గాన్ని అధికారికంగా తెరిచి, భద్రతా దళాలను మోహరిస్తామని కేంద్రం స్పష్టం చేసింది. యాత్ర ప్రారంభానికి ముందే దాడి జరగడం, ఆ సమయంలో అక్కడ భద్రత లేకపోవడంపై ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు ఈ విధంగా ప్రభుత్వం సమాధానమిచ్చింది.

## ఎన్‌డీఎస్‌ఏ నివేదిక.. రైతులకు భారాస నేతలు క్షమాపణ చెప్పాలి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్‌ఏ) నివేదిక సమర్పించిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో నిర్వహిస్తోన్న 'భారత్ సమ్మిట్' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై మాట్లాడారు. ఈ నివేదిక చూసిన తర్వాతైనా భారాస నేతలు సిగ్గు పడాలని అన్నారు. కాళేశ్వరం నిర్మాణం చేసినవారు, చేయించిన వారు రైతులకు ద్రోహం చేశారని చెప్పారు. రైతులకు భారాస నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. "కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి భారాస నేతలు రూ.లక్షల కోట్ల ప్రాజెక్టు కట్టారు. వారే డిజైన్ చేశారు.. వారే కట్టారు. ఇప్పుడు మేడిగడ్డ, సుందిళ్ల నిరుపయోకరంగా మారాయి. అబద్ధాలు, తప్పులపై బతకాలని భారాస అనుకుంటోంది. అది కుదరదు. ఎన్‌డీఎస్‌ఏని రేవంత్‌రెడ్డినో.. నేనో వేసింది కాదు.. దేశంలో అత్యుత్తమ నిపుణులు ఎన్‌డీఎస్‌ఏలో ఉన్నారు. ఈ నివేదికపై అధ్యయనం చేస్తాం. వచ్చే క్యాబినెట్ భేటీలో దీనిపై చర్చించి చర్యలు తీసుకుంటాం"అని మంత్రి తెలిపారు.

## రేవంత్‌రెడ్డికి హైకోర్టులో స్వల్ప ఊరట

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసును కొట్టేయాలని ఆయన పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ ప్రసంగాలకు పరువు నష్టం ఉండదని అందులో పేర్కొన్నారు. ఈ మేరకు పలు సుప్రీంకోర్టు తీర్పులను రేవంత్‌రెడ్డి పిటిషన్‌లో ప్రస్తావించారు. దీనిపై వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. తదుపరి విచారణను జూన్ 12వ తేదీకి వాయిదా వేసింది. గతేడాది కొత్తగూడెం సభలో జరిగిన బహిరంగ సభలో నిరాధార ఆరోపణలు చేశారని రేవంత్ రెడ్డిపై భాజపా క్రిమినల్ పిటిషన్ దాఖలు చేసింది. భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని ఆయన ఆరోపించారని అందులో పేర్కొంది. దీంతో భాజపా పరువుకు నష్టం కలిగిందని పిటిషనర్ కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. ఇప్పటికే దీనిపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. రేవంత్‌రెడ్డి ప్రసంగించిన ఆడియో, వీడియో సాక్ష్యాలను పిటిషనర్ కోర్టుకు సమర్పించారు. కాసం వెంకటేశ్వర్లు వాంగ్మూలాన్ని ప్రజాప్రతినిధుల కోర్టు నమోదు చేసింది. ఈక్రమంలో ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

రేవంత్‌రెడ్డికి హైకోర్టులో స్వల్ప ఊరట

నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు విచారణకు వ్యక్తిగత హాజరు నుంచి రేవంత్‌రెడ్డికి మినహాయింపు ఇస్తున్నట్లు హైకోర్టు తెలిపింది. అయితే, ప్రజాప్రతినిధుల కోర్టు విచారిస్తున్న కేసుపై మాత్రం స్టేకు నిరాకరించింది.

## ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ కన్నుమూత

బెంగళూరు: ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కృష్ణస్వామి కస్తూరి రంగన్ (84) కన్నుమూశారు. ఆయన బెంగళూరులో తన నివాసంలో ఈరోజు ఉదయం తుదిశ్వాస విడిచారు. కస్తూరి రంగన్ గతంలో జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) ఛాన్సలర్‌గా బాధ్యతలు నిర్వహించారు. అలాగే కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కూడా పని చేశారు. అంతేగాక 1994 నుంచి 2003 వరకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఛైర్మన్‌గా ఆయన కీలక పాత్ర పోషించారు. అనంతరం 2003 నుంచి 2009 వరకు ఆయన రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అలాగే మోదీ ప్రభుత్వం రూపొందించిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదాను తయారు చేసిన కమిటీకి కస్తూరి రంగన్ అధ్యక్షత వహించారు. 2004 నుంచి 2009 మధ్యకాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ కు డైరెక్టర్‌గా ఆయన పనిచేశారు. ఈ సంస్థ ద్వారా దేశం యొక్క శాస్త్రీయ, సాంకేతిక అభివృద్ధికి కస్తూరి రంగన్ తోడ్పాటు అందించారు.

## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పంద చర్చలు ప్రారంభం



వాషింగ్టన్, : భారత్–అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. వాషింగ్టన్‌లో జరిగిన ఈ చర్చల్లో భారత్ తరఫున వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ నేతృత్వంలోని బృందం పాల్గొంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ కొన్ని ఉత్పత్తులపై సుంకాలు తగ్గించనుందనే విషయం తన దృష్టికి వచ్చిందని వెల్లడించారు.ఓవల్ ఆఫీసులో జరిపిన మీడియా సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ, 'భారత్ కొన్ని రకాల వస్తువులపై టారిఫ్ తగ్గించనుందని తెలుసుకున్నా. ఇది మంచి సూచన' అని పేర్కొన్నారు. అయితే, ఏ ఉత్పత్తులపై ఈ తగ్గింపు అమలవుతుందనే విషయాన్ని ఆయన వెల్లడించలేదు.ఈ చర్చలు ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కింద జరుగుతున్నాయి. ఈ ఒప్పందం అమలవ్వడం వల్ల ఇరు దేశాల మధ్య వాణిజ్యానికి కొత్త దారులు తెరుచుకుంటాయని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అమెరికా ఉత్పత్తులకు భారత్‌లో కొత్త మార్కెట్లు లభించనున్నాయని అమెరికా అధికారికంగా పేర్కొంది.

టారిఫ్ తగ్గింపు దిశగా భారత్–అమెరికా చర్చలు ప్రారంభం

ఇందులో భాగంగా, అమెరికా కూడా కొన్ని టారిఫ్ మరియు టారిఫేతర అడ్డంకులను తగ్గించేందుకు సిద్ధంగా ఉందని యుఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ స్పష్టం చేశారు. ఇప్పటికే ఒప్పందానికి సంబంధించిన షరతులపై ఇరు దేశాల మధ్య స్పష్టత వచ్చిందని సమాచారం.టారిఫ్ తగ్గింపు అంశం ప్రత్యేకంగా మూడు రోజులపాటు చర్చకు కేంద్రబిందువుగా మారింది. అమెరికా ఇటీవల 90 రోజులపాటు టారిఫ్ అమలును నిలిపివేసిన నేపథ్యంలో ఈ చర్చలకు ప్రాధాన్యత మరింత పెరిగింది.ఈ ఒప్పందం రైతులు, చిన్న మధ్య తరహా పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులకు కొత్త అవకాశాలు కలిగించే అవకాశం ఉందని ఇరు దేశాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.గత నెలలో ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో భాగంగా ట్రంప్‌తో వాణిజ్య చర్చలకు సంబంధించిన కీలక అడుగులు వేయడం, పరస్పర ప్రయోజనాల దృష్ట్యా ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని అంగీకారం ఏర్పడిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందం ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలపరచనుంది.

# కమ్ముకొస్తున్న యుద్ధ మేఘాలు.. పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి..

మొదటి పేజి తరువాయి




అయినా భారత ప్రభుత్వం ఎప్పుడూ పాకిస్థాన్ పై కఠినంగా వ్యవహరించలేదు. భారత్ పై పాకిస్థాన్ దాడులు జరిపిన ప్రతిసారీ ఇరువర్గాల మధ్య దౌత్య పరమైన చర్చలతోనే ముగించింది. కానీ పచ్చని, ఆహ్లాదకరమైన పహల్గాం బైసరన్ వ్యాలీలో నెత్తుటి మరకలు చూసిన ప్రధాని మోదీ ప్రభుత్వం ఈసారి కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకుంది. అటు పాకిస్థాన్ ను దెబ్బకు దెబ్బ తీయాలని సోషల్ మీడియా శివాలెత్తుతోంది. దీంతో మోదీ సర్కార్.. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఎప్పుడూ తీసుకోని సంచలన నిర్ణయాలను తీసుకున్నారు.

ప్రధాని మోదీ మాటిచ్చారు..

పహల్గాం ఉగ్రదాడి అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. "మేము ప్రతి ఉగ్రవాదిని గుర్తిస్తాం. వెంబడిస్తాం. వారిని మట్టిలో కలిపేస్తాం. వాళ్లకు సహకరించిన, ప్రోత్సహించిన వారినీ వదిలిపెట్టం" అని ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ను అష్ట దిగ్బంధనంలోకి నెట్టి ఉక్కిరిబిక్కిరి చేయాలని భారత ప్రభుత్వం భావించింది. ఈ మేరకు 7 సంచలన నిర్ణయాలు తీసుకుంది.

సింధూ నదీ జలాల ఒప్పందం రద్దు

భారత్– పాకిస్థాన్ మధ్య ఉన్న సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత ప్రభుత్వం రద్దు చేసింది. నీటిని తక్షణమే నిలిపి వేస్తున్నట్లు ప్రకటించింది. 1960 లో ఇండస్ వాటర్ ట్రీటీ ద్వారా భారత్, పాకిస్థాన్ ల మధ్య ఈ ఒప్పందం ఏర్పడింది. సింధూ నదీ జలాలు ఈ ఒప్పందం ఆధారంగా ఇరు దేశాలు పంచుకుంటాయి.

అధికారులు తగ్గింపు..

పాకిస్థాన్ కు చెందిన ముగ్గురు సీనియర్ మిలిటరీ అధికారులను భారత్ వెనక్కు పంపించింది. ఇరు దేశాల్లో ఉన్న ఎంబసీలోని సిబ్బందిని 45శాతం తగ్గించింది. అంటే వీరి సంఖ్యను 45 నుంచి 30 కి తగ్గించింది. ఈ మేరకు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ కు గట్టిగా బుద్ధి చెప్పింది పాకిస్థాన్.

సార్క్ దేశాల వీసా రద్దు

ఇరు దేశాల మధ్య ఉన్న సార్క్ దేశాల వీసాను రద్దు చేసింది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీ పౌరులు 48 గంటల్లోగా దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశించింది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశానికి చెందిన పౌరులకు భారత్ లో చోటు లేదని బలంగా చాటి చెప్పింది.

అటారీ–వాఘా బోర్డర్ మూసివేత

పాకిస్థాన్ పై చర్యల్లో భాగంగా పంజాబ్‌లోని అటారీ– వాఘా సరిహద్దును మూసివేస్తున్నట్లు భారత ప్రభుత్వం ప్రకటించింది. భారత్ లో శాంతి నెలకొల్పేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

పాకిస్థాన్ ప్రజలకు నో ఎంట్రీ

పాకిస్థానీ ప్రజలకు వీసాలు రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇక పాకిస్థాన్ ప్రజలకు వీసాలు జారీ చేసేది లేదని స్పష్టం చేసింది. గతంలో ఇచ్చిన వీసాలనూ రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. టెర్రరిజం, టూరిజం ఒకే చోట ఉండలేవని ఈ నిర్ణయం తీసుకుంది మోదీ సర్కార్. అంతేకాక ఇరు దేశాల మధ్య ఏటా జరిగే బోర్డర్ రిట్రీట్ వేడుకనూ రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది భారత్ ప్రభుత్వం.

ఎక్సర్ సైజ్ ఆక్రమన్..

భారత్, పాక్ మధ్య యుద్ధమేఘాలు కమ్ముకొస్తున్న నేపథ్యంలో గురువారం రాత్రి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆక్రమన్ ఎక్సర్ సైజ్ నిర్వహించింది. ఐఎన్ఎస్ విక్రాంత్ సముద్రంలో గస్తీ కాస్తోంది. యుద్ధానికి భారత్ సిద్ధమే అని ఈ ఎక్సర్ సైజ్ చాటుతోంది.

అల్తాఫ్ లల్లీ ఖతం..

మరోవైపు పహల్గాం ఉగ్రదాడితో అప్రమత్తమైన భద్రతాబలగాలు జమ్మూకాశ్మీర్‌లో సాగిస్తున్న ఉగ్రవేటలో కీలక విజయం సాధించాయి. తాజాగా లష్కరే తోయిబా టాప్ కమాండర్ అల్తాఫ్ లల్లీని మట్టుబెట్టాయి. అలాగే ఉగ్రవాదుల ఆచూకీ ఇచ్చిన వారికి రూ. 20 లక్షలు బహుమతిగా ఇస్తామని భారత ప్రభుత్వం ప్రకటించింది. పహల్గాం ఉగ్రదాడిపై ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయాన్ని ప్రపంచ దేశాలు స్వాగతిస్తున్నాయి. గతంలా కాకుండా దాడి జరిగిన వెంటనే ఉగ్రవాదులను హంతమొందించే తీరుపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. ఇది న్యూ ఇండియా.. ఇలాగే బదులిస్తాం అని చెబుతున్నట్లుగా భావించవచ్చు.

## 48 గంటల్లో దేశాన్ని వీడాలి

మొదటి పేజి తరువాయి




ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. మెడికల్ వీసాలు పొందిన వారికి మాత్రం ఏప్రిల్ 29వ తేదీ వరకు అవకాశం ఉంది. ఇక పాక్ నుంచి కొత్త దరఖాస్తుదారులకు వీసా సర్వీసులను తక్షణమే నిలిపివేశామని విదేశాంగ శాఖ పేర్కొంది. దీంతోపాటు పాక్‌లో ఉన్న భారత జాతీయులు తిరిగి వచ్చేయాలని అడ్వైజరీ జారీ చేసింది. అదే సమయంలో ఇక్కడ పాక్ జాతీయులు గడువు ముగిసేలోపు దేశం విడిచి వెళ్లిపోవాలని హెచ్చరించింది. పహల్గాంలో ఉగ్రవాదులు 26 మంది అమాయకుల ప్రాణాలు తీయడంతో భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో పాక్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ నిర్ణయించింది. దీంతో సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు.. పాక్ జాతీయులు భారత్‌ను వీడాలని నిర్ణయం తీసుకుంది.

## సావార్కర్‌పై రాహుల్ వ్యాఖ్యలు.. సుప్రీంకోర్టు సీరియస్

మొదటి పేజి తరువాయి



స్వాతంత్య్ర సమరయోధుడైన సావర్కార్‌పై రాహుల్ వ్యాఖ్యలు బాధ్యతారహితంగా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. ఈ కేసులో జస్టిస్ దీపాంకర్ దత్తా, మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. మరోసారి రాహుల్ ఇలాంటి వ్యాఖ్యలే చేస్తే.. ఆయనపై సుమోటో కేసు నమోదు చేసి చర్యలు తీసుకోనున్నట్లు కోర్టు పేర్కొంది. అయితే గతంలో మెజిస్ట్రేట్ కోర్టు ఈ కేసులో సమన్లు జారీ చేసింది. ఆ సమన్లపై సుప్రీం స్టే ఇచ్చింది. సమన్లపై స్టే ఇస్తూ కోర్టు కొన్ని కీలక అభిప్రాయాలు వ్యక్తం చేసింది. రాహుల్ గాంధీ నానమ్మ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ.. సావార్కర్‌ను పొగుడుతూ లేఖ రాసినట్లు కోర్టు గుర్తు చేసింది. యువర్ ఫెయిత్‌ఫుల్ సర్వెంట్ అన్న పదాన్ని మహాత్మా గాంధీ వాడారని, ఫ్రీడం ఫైటర్‌ను నానమ్మ మెచ్చుకున్న సంగతి ఆయనకు తెలుసా అని కోర్టు ప్రశ్న వేసింది. ఫ్రీడం ఫైటర్ల గురించి బాధ్యతారహితమైన వ్యాఖ్యలు చేయరాదు అని సుప్రీం రాహుల్‌కి వార్నింగ్ ఇచ్చింది. చరిత్ర తెలియకుండా, ఖగోళ పరిస్థితులు తెలియకుండా.. ఫ్రీడం ఫైటర్లపై వ్యాఖ్యలు చేయడం సరికాదు అని కోర్టు పేర్కొన్నది. రాహుల్ గాంధీ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదించారు.

## బాడీకామ్ లు ధరించి నరమేధానికి పాల్పడిన ఉగ్రవాదులు

ఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడికి సంబంధించిన ఒళ్లు గగుర్పొడిచే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దారుణ మారణకాండను ఉగ్రవాదులు తమ బాడీక్యామ్‌లలో రికార్డు చేశారని ప్రాణాలతో బయటపడిన వారు చెబుతున్నారు. బాధితులు తమ భయానక అనుభవాలను పంచుకుంటూ కన్నీటిపర్యంతమయ్యారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన ఫ్లోరిడాకు చెందిన టెక్కీ బిటన్ అధికారి (40) భార్య సోహిని (37), తన భర్త మరణం నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నారు. జరిగిన ఘోరాన్ని వివరిస్తూ ఆమె తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. "ఆ భయానక క్షణాలను నా జ్ఞాపకాల నుంచి చెరిపేసుకోలేకపోతున్నాను. నా భర్తను కాల్చి చంపిన ఉగ్రవాది నుదుటికి ఓ వీడియో కెమెరా కట్టుకుని ఉన్నాడు. అంటే వారు ఆ దారుణాలను రికార్డు చేస్తున్నారు లేదా ఎవరికో లైవ్ స్ట్రీమింగ్ చేసి ఉండొచ్చు" అని ఆమె తెలిపారు. బిటన్‌ను తుపాకీతో బెదిరించి మతం చెప్పమని అడిగారని, అతను మౌనంగా ఉండటంతో మొదటి కల్మా చదవమని ఆదేశించారని సోహిని చెప్పారు. తాను హిందువునని, కల్మా చదవడం రాదని బిటన్ చెప్పడంతోనే ఉగ్రవాదులు అతన్ని కాల్చి చంపారని ఆమె కన్నీటితో వివరించారు. బైసరన్ వ్యాలీలో జరిగిన సంఘటనలను గుర్తుచేసుకుంటూ సోహిని, "మేమంతా లోయలో ఆనందంగా గడుపుతున్నాం. ఇంతలో కొందరు వ్యక్తులు మా వద్దకు వచ్చి ప్రశ్నలు అడగడం మొదలుపెట్టారు. ఉన్నట్టుండి తుపాకీ కాల్పుల శబ్దం వినిపించింది. అందరం భయంతో కిందకు వంగిపోయాం. ఉగ్రవాదులు మా దగ్గరకు వచ్చి మా గుర్తింపు వివరాలు అడిగారు. ఓ వృద్ధుడు మౌనంగా ఉండిపోయాడు. అతన్ని తలపై కాల్చి చంపారు" అని తెలిపారు. "మేం బతికి బయటపడ్డామని అనుకుంటున్న సమయంలోనే నా భర్తను కాల్చారు. అతను నేలపై కుప్పకూలిపోయాడు. మొదట స్పృహ తప్పి పడిపోయాడని, బ్రతికించవచ్చని అనుకున్నాను" అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడి నుంచి ప్రాణాలతో బయటపడిన 10 ఏళ్ల నక్ష్ కూడా ఉగ్రవాదులు తమ దాడులను బాడీక్యామ్‌లతో రికార్డు చేశారని వెల్లడించాడు. నక్ష్ తండ్రి, ముంబైలోని ఎస్‌బిఐ కాందీవలీ బ్రాంచ్‌లో బ్యాంకర్‌గా పనిచేస్తున్న శైలేష్ కలాథియా ఈ దాడిలో మరణించిన 26 మందిలో ఒకరు. నక్ష్, అతని సోదరి నీతి, తల్లి శీతల్ ఈ మారణహోమం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. ఆ భయానక క్షణాలను గుర్తుచేసుకుంటూ నక్ష్, "మేం ఆకలితో ఉండటంతో తినడానికి వెళ్లాం. ఉన్నట్టుండి కాల్పుల మోత వినిపించింది, అందరూ ప్రాణభయంతో పరుగులు తీశారు. ఉగ్రవాదులు కెమెరాలు అమర్చిన టోపీలు ధరించి ఉన్నారు" అని చెప్పాడు.

## పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన

మొదటి పేజి తరువాయి




ప్రస్తుతం 30 పడకలతో ఉన్న ఈ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయనున్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి పిఠాపురం టీడీపీ ఇన్చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల నాయకత్వంలో పిఠాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకలకు పెంచడం ఈ అభివృద్ధి ప్రస్థానంలో ఒక భాగమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన ఉద్ఘాటించారు. "అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నాం" అని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. పిఠాపురంలో మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రి స్థాయిని పెంచుతున్నామని, దీనివల్ల స్థానిక ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పవన్ కళ్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## భారత్ × పాకిస్థాన్... ఎవరి బలం ఎంత?

మొదటి పేజి తరువాయి




ఈ నేపథ్యంలో... ప్రపంచ దేశాల సైనిక శక్తిని అంచనా వేసే గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్–2025 తాజా నివేదిక, భారత్ మరియు పాకిస్థాన్ దేశాల మధ్య సైనిక సామర్థ్యంలో ఉన్న వ్యత్యాసాలను స్పష్టంగా వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం, ప్రపంచ సైనిక శక్తి ర్యాంకింగ్స్‌లో భారత్ నాలుగో స్థానంలో ఉండగా, పాకిస్థాన్ పన్నెండో స్థానంలో నిలిచింది. ఇరు దేశాల మధ్య మానవ వనరులు, వైమానిక, భూతల, నౌకాదళ బలాల్లో గణనీయమైన తేడాలు ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్ 2025 నివేదిక ప్రకారం, భారత్ పవర్ ఇండెక్స్ స్కోరు 0.1184 కాగా, పాకిస్థాన్ స్కోరు 0.2513గా నమోదైంది. తక్కువ స్కోరు అధిక సైనిక సామర్థ్యాన్ని సూచిస్తుంది.

మానవ వనరులు

సైనిక సిబ్బంది విషయంలో భారత్ స్పష్టమైన ఆధిక్యంలో ఉంది. సుమారు 140 కోట్ల జనాభా కలిగిన భారత్‌లో 14,55,550 మంది క్రియాశీలక సైనికులు ఉండగా, 11,55,000 మంది రిజర్వ్ సిబ్బంది, 25,27,000 మంది పారామిలిటరీ దళాలు ఉన్నాయి. మరోవైపు, దాదాపు 25 కోట్ల జనాభా కలిగిన పాకిస్థాన్‌లో 6,54,000 మంది క్రియాశీలక సైనికులు, 5,50,000 మంది రిజర్వ్ సిబ్బంది, 5,00,000 మంది పారామిలిటరీ దళాలు ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

వైమానిక దళ బలాబలాలు

వైమానిక శక్తిలోనూ భారత్ గణనీయమైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. భారత్ వద్ద మొత్తం 2,229 విమానాలు ఉండగా, పాకిస్థాన్ వద్ద 1,399 విమానాలు ఉన్నాయి. కీలకమైన యుద్ధ విమానాల సంఖ్యలో భారత్ (513)... పాకిస్థాన్ (328) కంటే ముందుంది. అలాగే, భారత్ వద్ద 80 ఎటాక్ హెలికాప్టర్లు ఉండగా, పాకిస్థాన్ వద్ద 57 ఉన్నాయని నివేదిక తెలిపింది.

భూతల సైనిక శక్తి

భూతల దళాల సామర్థ్యాన్ని పరిశీలిస్తే, భారత్ వద్ద 4,201 యుద్ధ ట్యాంకులు ఉండగా, పాకిస్థాన్ వద్ద 2,627 ట్యాంకులు ఉన్నాయి. ఆర్మర్డ్ వాహనాల సంఖ్యలో భారత్ (1,48,594)... పాకిస్థాన్ (17,516) కన్నా చాలా ముందుంది. అయితే, మొబైల్ రాకెట్ వ్యవస్థల విషయంలో పాకిస్థాన్ (600)... భారత్ (264) కంటే ఎక్కువ సంఖ్యను కలిగి ఉన్నట్లు గణాంకాలు చూపుతున్నాయి.

నౌకాదళ సామర్థ్యం

నౌకాదళ బలం విషయంలో భారత్ స్పష్టమైన ఆధిక్యాన్ని కలిగి ఉంది. భారత్ వద్ద మొత్తం 293 నౌకాదళ ఆస్తులు ఉండగా, పాకిస్థాన్ వద్ద 121 ఉన్నాయి. ముఖ్యంగా, భారత్ రెండు విమాన వాహక నౌకలను కలిగి ఉండగా, పాకిస్థాన్ వద్ద ఒక్కటి కూడా లేదు. జలాంతర్గాముల సంఖ్యలో భారత్ (18) పాకిస్థాన్ (8) కన్నా ముందుంది. అలాగే, భారత్ వద్ద 13 డిస్ట్రాయర్లు ఉండగా, పాకిస్థాన్ వద్ద అవి లేవని నివేదిక వెల్లడించింది.

రక్షణ బడ్జెట్ వ్యత్యాసం

రక్షణ రంగంపై చేసే ఖర్చులో ఇరు దేశాల మధ్య భారీ వ్యత్యాసం ఉంది. భారత్ వార్షిక రక్షణ బడ్జెట్ సుమారు 75 బిలియన్ డాలర్లు కాగా, పాకిస్థాన్ రక్షణ బడ్జెట్ 7.64 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ గణాంకాలు సైనిక సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో వనరుల లభ్యతలో ఉన్న తేడాను సూచిస్తున్నాయి.

# నీరు వృధా కాకుండా నల్లా కు ఆన్, ఆఫ్ కంట్రోల్ ఏర్పాటు చేసుకోవడంతో పాటు నేరుగా అమర్చిన మోటార్లను తొలగించి సహకరించాలి....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 25. నగరంలో రోజు విడిచి రోజు స్థానంలో ప్రతి రోజూ నల్లాల ద్వారా మంచి నీరు సరఫరా చేయడానికి జరుగుతున్న ప్రయత్నం సఫలం కావడానికి నీరు వృధా కాకుండా, నల్లా కు ఆన్, ఆఫ్ కంట్రోల్ ఏర్పాటు చేసుకోవడంతో పాటు నేరుగా అమర్చిన మోటార్లను తొలగించి సహకరించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె.అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు. ప్రతిరోజూ నల్లాల ద్వారా రక్షిత మంచి నీరు సరఫరా చేయడానికి ప్రస్తుతం బి పవర్ హౌజ్ టాంక్ , అల్లూరు టాంక్ మినహా మిగిలిన అన్ని టాంకుల పరిధిలో ట్రయల్ రన్ కొనసాగుతుందని, మరో కొద్ది రోజుల్లో పూర్తి స్థాయిలో రోజూ కనీసం 45 నిమిషాల పాటు సరఫరా చేయనున్నామని తెలిపారు. టెయిల్ ఎండ్ లో ఉన్న ప్రాంతాల్లో సరఫరాకు ఇబ్బంది ఏర్పడకుండా ప్రజలు అవసరమున్నంత వరకు నీరు నిలువ చేసుకొని, ఆ తరువాత ఆన్, ఆఫ్ కంట్రోల్ వాల్వ్ సహాయ%శీ%తో నిలిపివేయాలని సూచించారు. కొందరు నల్లా కు నేరుగా మోటార్లు అమర్చడం వలన దిగువ ప్రాంతాలకు నీటి సరఫరా జరగడం లేదని దృష్టికి వచ్చిందని అన్నారు. మున్సిపల్ బృందాలు తనిఖీకి వచ్చినప్పుడు మోటార్ కనిపించినా , ఆన్ ఆఫ్ కంట్రోల్ కనిపించకపోయినా చట్ట ప్రకారం నల్లా కనెక్షన్ తొలగించడంతో పాటు జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. కావున ప్రతి రోజూ నల్లాల ద్వారా నీటి సరఫరా విజయవంత మయ్యేందుకు ప్రజలు సహకరించాలని కమిషనర్ కోరారు.



# ప్రభుత్వ ఫలాలు పొందాలంటే తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి, ప్రతి ఒక్కరు ఈకేవైసీ చేయించుకోవాలి.

**ఈ నెల 30వ తేదీతో ఈకేవైసీ గడువు ముగుస్తుంది.**

**నందిగామ నియోజకవర్గం మొత్తం మీద 15,977 మంది ఇంకా ఈకేవైసీ చేయించుకోవాలి. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ ముఖ్య ఉద్దేశం.**

**: ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ఏప్రిల్ 25: ( జనం రిపోర్టర్ ) : ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. శుక్రవారం నాడు నందిగామ పట్టణం కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో నందిగామ మండలం మరియు పట్టణము ప్రజాదర్బార్ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు వినతులు అందజేశారు. తాగునీటి సమస్యలు,రెవెన్యూ, గృహ నిర్మాణాలు,కరెంటు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఎక్కడికక్కడ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పని చేస్తుందని అలానే ప్రజాక్షేత్రంలో ఎక్కడ సమస్యలు తలెత్తిన వాటిని పరిష్కరించే దిశగా ప్రజల వద్దకే కూటమి ప్రభుత్వం నేరుగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని అధికారులకు ఆదేశాలు జారీచేసి పరిష్కరించే దిశగా పనిచేయుట కొరకే ప్రతి శుక్రవారం మండల కేంద్రాలలో ప్రజా ప్రతినిధులు ప్రజల వద్దకే వచ్చి ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజా దర్బార్ నందు వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈనెల 30వ తారీకుతో ఈకేవైసీ గడువు పూర్తవుతుందని ప్రజలకు ప్రభుత్వం నుంచి ఏదైనా సంక్షేమ ఫలాలు రావాలంటే తప్పనిసరిగా తెల్ల రేషన్ కార్డు ఈకేవైసీ పూర్తి చేసుకుని ఉండాలని, నియోజకవర్గంలో ఇంకా 15,977 మంది ఇంకా ఈకేవైసీ చేయించుకోవాలని తక్షణమే అధికారులు ప్రజలను వివేకవంతులను చేసి ఈనెల 30వ తారీకు లోగా ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు సూచన చేయటం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రజలు, కూటమి నేతలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా దినోత్సవం సందర్భంగా ఫ్రై డే డ్రై డే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన ఉండాలి నందిగామ మున్సిపల్ కమిషనర్ ఈ.వీ. రమణబాబు



ఎన్టీఆర్ జిల్లా,నందిగామ, ఏప్రిల్ 25 : ( జనం రిపోర్టర్ ) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఫ్రై డే డ్రై డే కార్యక్రమములో భాగంగా మునిసిపల్ కమిషనర్ రమణ బాబు ఆధ్వర్యంలో 1వ వార్డు అనాసాగారము ఆర్.సి. యం. చర్చ్ బజార్ మరియు 9 వార్డు ముక్కపాటి కాలని కమ్యూనిటీ హాల్ దగ్గర ఫ్రై డే డ్రై డే కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కమిషనర్ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు ముందుగా అవగాహన కల్పిందాలని తెలియజేశారు. మురుగు గుంతలు, మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో యం.యల్ ఆయిల్, ఆయిల్ బాల్స్ వేయించి ప్రారంభ దశలోనే దోమల లార్వా ను నిర్మూలించేలే చర్యలు తీసుకోవాలని తెలిపారు. దోమల నిర్మూలనకు జరుగుచున్న డే ఫాగింగ్, దోమల మందు పిచికారిని పరిశీలించారు. అంతేకాకుండా వార్డులోని ఇంటింటికి తిరుగుతూ సీజనల్ వ్యాధుల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి హెల్త్ సెక్రటరీలు మరియు మెడికల్ సిబ్బంది మరియు ఆషా వర్కర్ల ద్వారా తెలియజేశారు. అనంతరం ఫ్రై డే డ్రై డే కార్యక్రమములో భాగంగా కరపత్రాలు పంపిణీ చేసి అవగాహనా కల్పించారు. ఇంటి పరిసరాలలో నిల్వ వున్నాబాటిల్స్, గిన్నెలను, ఇంటి పరిసరాలలో అపరిశుభ్రముగా ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ లను గుర్తించి హెల్త్ సెక్రటరీలు మరియు సచివాలయ సిబ్బందితో వాటిని తొలగింప చేయించారు. వైరల్ ఫీవర్లు, మలేరియా, డెంగ్యు వంటి సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమములో మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్ , సత్యవతి మరియు ఇందార్జ శానిటరీ ఇన్స్పెక్టర్ గురునాథం. సచివాలయ సిబ్బంది, ఆషా వర్కర్లు, స్థానిక నాయకులూ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికపై వార్డుల వారిగా సభలు నిర్వహించాలి సిపిఎం డీమాండ్



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక వార్డుల వారీగా సభలు చేపట్టి అర్హులను గుర్తించాలని సిపిఎం మండల కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జి ఎస్ గోపి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ డిమాండ్ చేశారు.అమరచింతలో శుక్రవారం జిఎస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోపి. జిల్లానాయకులు వెంకటేష్ రాజు అజయ్ మాట్లాడుతూ అమరచింత మున్సిపాలిటీలోని 10 వార్డులలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసినప్పటికీ. ఆ కమిటీల సమావేశాలు నిర్వహించకుండానే తూతూ మంత్రంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడం సరైన కాదని విమర్శించారు. గత పదేండ్ల టిఆర్ఎస్ పాలనలో ఇండ్లు రాకపోవడంతో ప్రస్తుత కాంగ్రెస్ ఇందిరమ్మ పాలనలోనైనా అర్హులైన పేదలకు ఇండ్లు వస్తాయనే కోటి ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారని. కాంగ్రెస్ ఇచ్చినటువంటి హామీల అమలులో భాగంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికికేవలం 3500 ఇండ్లు అంటే. వార్డులకు గ్రామాలకు చాలా తక్కువ సంఖ్యలో ఇల్లు రావడం వల్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తున్నదని మన ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముఖ్యమంత్రి సొంత జిల్లాకు నియోజకవర్గానికి పదివేల ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కమిటీల సమావేశాలు నిర్వహించడంతోపాటు వార్డులలో సభలను ఏర్పాటు చేసిఅర్వాత కలిగినపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ వార్డు ఆఫీసర్లు క్షేత్రస్థాయిల లో పర్యటనలు వార్డులలో చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేయాలని కోరారు. ఉమ్మడి జిల్లాలోని మంత్రులు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి సొంత జిల్లా పట్ల ఎక్కువ శ్రద్ధ తీసుకుని ఎక్కువ ఇందిర ఇండ్లు మంజూరు చేసేందుకు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు . ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకంగా లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తునఆందోళన లు చేస్తామని హెచరించారు.

# పొదిలిలో దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజన పంపిణీ కార్యక్రమం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : సేవలోనే పరమార్థాన్ని చూడగల దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ అనేక మానవతా కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరణ పొందుతోంది. ఇదే క్రమంలో ఏప్రిల్ 2025లో, పొదిలికి చెందిన సన్మాననీయం శ్రీ ఎస్.కె కరిముల్లా గారు తమ పుణ్యహృదయంతో ప్రతినెలా లాగే ఈ నెల కూడా కొంతమందికి భోజనం పంపిణీ చేయమని ఫౌండేషన్‌కు సహాయార్థంగా నిధులు అందించారు.కరిముల్లా గారి ఆర్థిక సహకారంతో, దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొదిలి పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్న నిరుపేదలకు మరియు యాచకులకు ఉచిత భోజనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరసింహారావు గారు మరియు రాధా గారు పాల్గొని స్వయంగా భోజన ప్యాకెట్లను అందజేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఫౌండేషన్ సభ్యులు, స్నేహితులు, సేవాభిమానులు %-% అందరూ ఒకటై మానవతా సందేశాన్ని మరింతగా విస్తరించేలా కృషి చేశారు. కరిముల్లా గారి వంటి మానవతావాదులు సేవా కార్యక్రమాలకు కలిగించే ప్రేరణ ఎంతో విలువైనది.

# టిపిసిసి చైర్మన్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన న్యాయవాది పసుల నీరజ్



అమరచింత/ నర్వ/ వనపర్తి జిల్లా ప్రతినిధి/ ఏప్రిల్ 25/ ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను అడ్వకేట్ తెలంగాణ రాష్ట్ర మాజీ ఎంపీటీసీల సంఘం నారాయణపేట జిల్లా వైస్ ప్రెసిడెంట్ శుక్రవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఉన్న సమస్యల గురించి వివరించడం పిసిసి చైర్మన్కు వివరించారు. దీనికి ఆయన స్పందిస్తూ ప్రస్తుతం రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో పార్టీలో ఉన్న అంతర్గత సమస్యలన్నీ పరిష్కార దిశగా ఆలోచిస్తున్నామని అన్నారు. త్వరలో గ్రామ మండల కమిటీలను వేస్తామని, కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని, మీ నియోజకవర్గంలో ఉన్న సమస్యలు మా దృష్టికి వచ్చాయని , కచ్చితంగా అందరికీ న్యాయం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.

# పొన్నూరులో మలేరియా అవగాహన ర్యాలీ..





పొన్నూరు ఏప్రిల్ 25. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు మలేరియా వైద్య విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా వ్యతిరేక దినోత్సవ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ కార్యక్రమంలో డాక్టర్ షారోన్ పాల్గొని మాట్లాడుతూ ఇంటి లోపల బయట నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించి దోమతెరలు తప్పక వాడాలని సూచించారు. శరీరంలో నీరసం జ్వరముగా ఉంటే దగ్గరలోని ప్రాథమిక మలేరియా వైద్యశాలను సంప్రదించి తప్పనిసరిగా రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. ర్యాలీలో మలేరియా వ్యాధి కీటక జనత వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మలేరియా వ్యతిరేక దినోత్సవ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో కె .హరిబాబు , మలేరియా వైద్య సిబ్బంది ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# బాపట్ల ప్రత్యేక గ్రీవెన్స్ లో కలెక్టర్ ను కలిసిన కాలేషా..



పొదిలి ( జనం రిపోర్టర్ ) : ఈరోజు బాపట్ల కలెక్టర్ వారి కార్యాలయంలో జరిగిన ప్రత్యేక దివ్యాంగుల ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి గారిని కలిసి బాపట్ల జిల్లాలో సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్ ప్రక్రియలో అధికారుల వైఫల్యం కారణంగా దివ్యాంగులు ఒత్తిడికి గురై తీవ్ర ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా.వివరాలలోకి వెళితే..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్ ప్రక్రియను కొంతమంది అధికారులు నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించడంతో దివ్యాంగులు ఒత్తిడికి లోనవుతున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం పలు రకాల పెన్షన్ లను పొందుతున్న దివ్యాంగులు వారి ప్రాంతానికి దగ్గరలోని ఆసుపత్రులకు వెళ్లి సదరం సర్టిఫికెట్ వైకల్య నిర్ధారణ పరీక్షలకు హాజరు కావాలి. దానిని మండల ప్రజాపరిషత్తు అభివృద్ధి అధికారి (ఎం.పీ.డీ.వో) నోటీసులు ఇచ్చి సంబంధిత సచివాలయాల ద్వారా ఆ దివ్యంగులకు తెలియపరుస్తారు అయితే ఇంతవరకు బాగానే ఉంది ఇక్కడ నుండే దివ్యాంగులకు తీవ్ర ఇబ్బందులు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం పెన్షన్ పొందుతున్న దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ కు ఆసుపత్రులకు వెళ్లే విషయంలో నాలుగు రోజులు ముందుగానే వారికి సంబంధిత మండలాల ఎం.పీ.డీ.వో. ల ఆదేశాల ప్రకారం సచివాలయాల ద్వారా వారికి నోటీసులు అందరు చేస్తారు కానీ చాలా చోట్ల చరవాణిల ద్వారా సంప్రదించి ఆసుపత్రులకు వెళ్ళండి అని నోటీసులు ఇవ్వకుండానే చెబుతున్నారు మరియు ముఖ్యంగా చీరాల నియోజకవర్గం వేటపాలెం మండలంలో అయితే దివ్యాంగులను తీవ్ర ఇబ్బందులకు మరియు అయోమయానికి గురి చేసే విధంగా సమయపాలన పాటించకుండా దివ్యాంగులు తీవ్ర ఒత్తిడికి లోనయ్యే విధంగా చేస్తున్నారు. తేదీ.23.04.2025 న వేటపాలెం మండలంలోని కొత్తపేట పంచాయితీలో ఒక దివ్యాంగ సోదరి కి వైద్య పరీక్షల రోజే సచివాలయం నుండి చరవాణి ద్వారా ఉదయం 10 గంటలకు ఫోన్ చేసి మీరు ఈరోజు 9 గంటలకు చీరాల ప్రభుత్వ ఏరియా వైద్యశాల కు వైద్య పరీక్షల కోసం హాజరవ్వాలని చెప్పటంతో తీవ్ర ఒత్తిడికి గురై అప్పటికప్పుడు ఇంట్లో వారినీ ఎలాగోలా బతిమిలాడి అప్పటికప్పుడు సుదూర ప్రాంతంలోని ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు జరిపించుకొని రావటం జరిగింది. అలాగే వేటపాలెం మండలంలో మరొక సంఘటన తీవ్రం విస్మయాన్ని కలిగిస్తుంది. తేదీ.24.04.2025. న వేటపాలెం మండలం దేశాయిపేటకు చెందిన మూగ చెవిటి కేటగిరికి సంబంధించిన షేక్. ఆవ్ లి బుడ అనేదివ్యాంగుడికి మీరు శారీరక కేటగిరీలో చీరాల ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో వైకల్య నిర్ధారణ పరీక్షలకు హాజరబాలని వేటపాలెం ఎం.పీ.డీ.వో. పేరుతో నోటీసు ఇవ్వటం జరిగింది. వైద్యశాలకు వెళ్లిన దివ్యాంగుడు అక్కడ ఉన్న వైద్యురాలిని సంప్రదించగా మీకు సంబంధించిన సదరం సర్టిఫికెట్ ఇవ్వమని కోరడంతో అసలు విషయం బయటపడింది దివ్యాంగులను పదేపదే కించపరిచే విధంగా వ్యవహరిస్తున్న వేటపాలెం ఎం.పీ.డీ.వో. ఎం. రాజేష్ బాబు మీద శాఖా పరమైన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు బాపట్ల జిల్లాలో జరగకుండా జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని మరియు ప్రభుత్వ ప్రతిష్టని కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము. పైన తెలియపరచిన విషయాలకు సంబంధించిన అన్ని పత్రములను జతపరచడం జరిగిందని కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షులు సయ్యద్. అమీర్ హంజా, . సాలెహా, కుమార్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు..

# ఒక కుటుంబం -ఒక పారిశ్రామికవేత్త నినాదంతో పారిశ్రామిక ప్రగతి సాధిద్దాం

**: ప్రతి కుటుంబంలో ఒక మహిళను పారిశ్రామికవేత్తను చేయాలన్నదే లక్ష్యం:స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి: ఇప్పటికే విజయ పథంలో పయనిస్తున్న వారిని ఆదర్శంగా**




, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, ఏప్రిల్ 25 : ( జనం రిపోర్టర్ ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని ప్రగతి పథంలో పయనింపజేసేందుకు, పెద్దఎత్తున పెట్టుబడులను, వ్యవస్థాపకతను, ఉపాధిని, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి దార్శనికతతో ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదాన్ని గొప్ప ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషిచేస్తున్నామని, ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదంతో పారిశ్రామిక ప్రగతి సాధిద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.శుక్రవారం విజయవాడ రైతు శిక్షణ కేంద్రంలో ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్తపై ఏర్పాటుచేసిన కార్యశాలను కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. మహిళల సారథ్యంలో ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్న వివిధ సంస్థలు ఏర్పాటుచేసిన ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా ఓ చిన్న ఆలోచనను గొప్ప ప్రాజెక్టుగా మలిచి విజయవంతమైన వ్యాపారంగా తీర్చిదిద్దడంలో మహిళా



పారిశ్రామికవేత్తల అసోసియేషన్ (ఏఎల్ఈఏపీ) పోషిస్తున్న కీలకపాత్రను అసోసియేషన్ ప్రతినిధులు వివరించారు. ఇప్పటికే పరిశ్రమలను విజయవంతంగా నిర్వహిస్తున్న ఎనిమిది మంది పారిశ్రామికవేత్తలు తమ కార్యకలాపాలను వివరిస్తూ భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనుకునే మహిళలను చేయిపట్టి నడిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పునర్భవ శక్తివేల్ (పునర్భవ సస్టైనబుల్ ప్రొడక్ట్స్), సీహెచ్ జితేంద్రియ (ఆకృతి బయోగ్రీన్), కీర్తన (9 నట్జ్), మాధురి (శ్రీ శ్యామలాంబ ఫుడ్ ప్రొడక్ట్స్), శ్రీకాంత్ (శ్రీకాంత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్), నవీన్ (ట్విల్స్), డి.విజయదుర్గ (శ్రీ సహస్ర ఇండస్ట్రీస్), పార్వతి (మన అర్బన్ బౌల్).. స్వయం సహాయక సంఘాల మహిళలకు విలువైన సూచనలు ఇచ్చారు. చేతిలో చిల్లిగవ్వ లేకున్నా పారిశ్రామికవేత్తగా ఎదిగి తనతో పాటు మరో పదిమందికి ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పం, ఆలోచనకు ఆశయం తోడైతే విజయవంతంగా ముందుకెళ్లొచ్చని పారిశ్రామికవేత్తలు స్పష్టం చేశారు.పేదరికం లేని రాష్ట్రం లక్ష్యంగా: కార్యశాల ఉద్దేశాన్ని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మీడియాకు వివరించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సుస్థిర అభివృద్ధికి, పేదరికం లేని రాష్ట్ర ఆవిష్కరణకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. ఈ లక్ష్యాలను చేరుకునే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ నినాదంతో ముందుకెళు తున్నారన్నారు. జిల్లాస్థాయిలో ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రత్యేక కార్యాచరణతో వెళు తున్నామని, ఇందులోభాగంగా గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలను ఇప్పటికే విజయవంతంగా పారిశ్రామిక యూనిట్లను నిర్వహిస్తున్న మహిళా పారిశ్రామికవేత్తలను ఒకేవేదికపైకి తీసుకొచ్చేందుకు వర్క్‌షాప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఎంట్రప్రెన్యూర్‌గా రాణిస్తున్న వారికి, భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే ఆసక్తి ఉన్నవారికి ఈ వర్క్‌షాప్ మంచి వేదికగా నిలిచిందన్నారు. ఒక మంచి ఆలోచనను వ్యాపార నమూనాగా తీర్చిదిద్దడం, ప్రభుత్వ పరంగా అందుబాటులో ఉన్న పథకాలు, బ్యాంక్ లింకేజీ రుణాలను సద్వినియోగం చేసుకోవడం, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం, ఆన్‌లైన్ మార్కెటింగ్ వంటి అవకాశాలు, శిక్షణ కార్యక్రమాలను అందిపుచ్చుకోవడం వంటివాటిని ఈ కార్యశాలలో జిల్లా స్వయం సహాయక సంఘాల మహిళలకు వివరించడం జరిగిందన్నారు. ఈ ఏడాది స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 855 కోట్ల మేర జీవనోపాధి రుణాలు మంజూరు జరుగుతున్నందున వాటిని సద్వినియోగం చేసుకునేలా మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా జిల్లా అధికార యంత్రాంగం.. పారిశ్రామిక సంఘాల భాగస్వామ్యంతో చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని దాదాపు 4.50 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలకూ అవగాహనకల్పించడం జరుగుతుందని.. ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలనేదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.2047 నాటికి రూ. 55 లక్షల తలసరి ఆదాయం లక్ష్యం:2024-25లో ఎన్‌టీఆర్ జిల్లా తలసరి ఆదాయం రూ. 2.52 లక్షలుగా ఉందని.. 2047 నాటికి రూ. 55 లక్షల తలసరి ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగిందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈ లక్ష్యాలను చేరుకోవాలంటే ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త సాకారానికి కృషిచేయాల్సిన అవసరముందన్నారు. వయసు, విద్యార్హతలతో సంబంధం లేకుండా ఆలోచన, ఆశయంతో పాటు కష్టపడే మనస్తత్వం ఉన్న వారందరికీ ప్రభుత్వం పరంగా ఆర్థిక సహాయం, అధునాతన శిక్షణ, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. రూ. 2 లక్షల పెట్టుబడితో కోట్లాది రూపాయల టర్నోవర్‌తో ముందుకెళ్తున్న మహిళా పారిశ్రామికవేత్తలను ఆదర్శకంగా తీసుకోవాలని సూచించారు. ఎన్‌టీఆర్ జిల్లా స్థూల జిల్లా దేశీయోత్పత్తి (జీడీడీపీ)లో సేవా రంగం వాటా 2024-25లో దాదాపు 68 శాతంగా ఉందని.. ఈ నేపథ్యంలో సేవారంగంలో పారిశ్రామిక అవకాశాలను అందిపుచ్చుకునేందుకు కృషిచేయడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ, జిల్లా గ్రామీణ సమాఖ్య అధ్యక్షులు కల్పన, అర్బన్ సమాఖ్య అధ్యక్షులు మీనాక్షి, అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర సారథి కనకదుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.(డీఐపీఆర్‌వో, ఐ అండ్ పీఆర్, ఎన్‌టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

## హయ్యర్ బస్సు డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి




రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : హైర్ బస్ డ్రైవర్ల సమస్యలు పరిష్కారం చేయాలి... రాష్ట్రవ్యాప్తంగా ఐడి కార్డులు,పిఎఫ్ ఇఎస్ఐ అమలుచేయాలి.. సిఐటియూ బాపట్ల జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్‌లి...రేపల్లె డిపో పరిధిలో పనిచేస్తున్న హైర్ బస్ డ్రైవర్ల స్థానిక సమస్యలు పరిష్కారం కోసం డిపో మేనేజర్ సునీల్ కుమార్ గారిని కలిసి సమస్యలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపో పరిధిలో పనిచేస్తున్న ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్స్ అందరికీ ప్రభుత్వం భద్రత కల్పించే విధంగా ఐడికార్డులు,పీఎఫ్, బస్ పాస్ లు,ఈఎస్ఐ లాంటి అమలుచేయాల్సి ఉన్నప్పటికీ అమలుచేయడం లేదు, రాష్ట్రంలో అన్ని ఆర్టీసీ డిపోల్లో ఎయిర్ బస్సు డ్రైవర్లుగా ఉపాధినీ ఎంచుకొని పనిచేస్తున్న కార్మికులు పెరుగుతున్నారు, ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా హైర్ బస్ డ్రైవర్లకు భద్రతకల్పించాలని,మరియు డిపోల పరిధిలో స్థానికంగా ఎప్పటికప్పుడు హైయిర్ బస్ డ్రైవర్ల సమస్యలును అధికారులు తెలుసుకుని గౌరవప్రదంగా పనిచేయించుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా ఎయిర్ బస్ డ్రైవర్స్ యూనియన్ రేపల్లె డిపో సహాయ కార్యదర్శి కే.వెంకట నాగగోపి, కోశాధికారి రవికుమార్, ఎస్ కె.ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు...

## పొన్నూరు రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం. తహసిల్దార్







పొన్నూరు ఏప్రిల్ 25. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలం చింతలపూడి గ్రామం లో అగ్ని ప్రమాద ఘటనలో ఇల్లు కాలిపోయిన బాధిత కుటుంబానికి శుక్రవారం పొన్నూరు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు తహసీల్దార్ మహమ్మద్ జియావుల్ రెడ్ క్రాస్ సభ్యులతో కలిసి నిత్యావసర సరుకులు,కూరగాయలు,బియ్యం పంపిణీ చేశారు. అనంతరం తహసిల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న రెడ్ క్రాస్ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు.రెడ్ క్రాస్ సేవలు మరింత విస్తృత పరచాలని సూచించారు. బాధితులకు ప్రభుత్వము నుండి వచ్చే సహాయం చేస్తానని తహసిల్దార్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వి.వి గుప్తా, పి.రవీంద్రనాథ్, యన్ . బాల కృష్ణ, జి ఎం ఎస్ గుప్తా పలువురు రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

## రెండు చేతులు జోడించి అడుగుతున్న మీ పిల్లల్ని చదివించండి







నార్పల (జనం రిపోర్టర్) : మండల కేంద్రంలోని బొందలవాడ గ్రామానికి చెందిన ఐదు మంది విద్యార్థులు కావ్య శ్రీ, యశ్వని, భార్గవి, గాయత్రి, శిరీష , దర్పణ , నవదీప్ పదవ తరగతి పరీక్షల్లో 500 మార్కులు పైబడిన విద్యార్థులను వెంకట్ వకుళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించిన కావ్యశ్రీ ని మెడల్ , శాలువాతో సత్కరించి నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసమూర్తి హాజరయ్యారు. విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని, భవిష్యత్తులో మీరు ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ విద్యార్థులను ఆశీర్వదించారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుతూ నార్పల మండలం బొందలవాడ గ్రామానికి చెందిన కావ్యశ్రీ 586 మార్కులు సాధించడం మా గ్రామానికి గర్వకారణం అని వెంకట్ వకుళ ఫౌండేషన్ చైర్మన్ ఆల వెంకట నరసానాయుడు తెలిపారు. తాను రెండు చేతులు జోడించి తల్లిదండ్రులను కోరుకుంటున్నది ఒక్కటే మీ పిల్లలకు చదువు భారం అని అనుకోవద్దని, పిల్లలను చదువుకు దూరం కానివ్వకుండా చదివించాలన్నారు. పిల్లలందరూ కూడా చదువుకొని మంచిగా ఉద్యోగాల్లో స్థిరపడాలని తాను ఆకాంక్షిస్తున్నానని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ళు అరెస్టు



పుట్లూరు(జనం రిపోర్టర్) ::మండల కేంద్రంలో పేకాట స్థావరాలపై సి.ఐ సత్తిబాబు ఆధ్వర్యంలో పోలీసులు మెరుపు దాడులను చేసారు. పేకాట స్థావరాలను కనుగొనడానికి జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు పుట్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని డ్రోన్లను ఎగురవేయగా, అరకటివేముల శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్న 9 మంది పేకాటరాయుళ్లను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 57,500/- నగదు, కారు, 2 బైకులను స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న వారిని పట్టుకోవడంలో డ్రోన్లు తమకు సహకరించాయని పోలీసులు తెలిపారు.

# నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు....

### ఇంటి నిర్మాణ ప్రతి దశలో ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుంది... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం: ఏప్రిల్ 25.పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో అత్యంత నిరుపేదలను ఎంపిక చేసి ఇండ్లు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నమూనాను మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మించామని, మొదటి విడతలో ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం గురించి అవసరమైన సలహాలు, మేస్త్రి లకు జిల్లా లోని నాక్ సెంటర్ ద్వారా పూర్తి స్థాయిలో శిక్షణ అందిస్తున్నామని అన్నారు.ఇందిరమ్మ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ గ్రామాలకు మొదటి విడతలు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల సంఖ్య ఆధారంగా తుది లబ్ధిదారులను ఎంపిక చేసి జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదంతో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.మొదటి విడతలో సొంత జాగా ఉండి సొంత ఇల్లు లేని అత్యంత నిరుపేదలకు, కుటుంబానికి ఒక ఇల్లు మాత్రమే మంజూరు చేస్తామని కలెక్టర్




తెలిపారు. ఇంటి నిర్మాణంలో కూడా ప్రతి దశలో లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక , ఇతర సామాగ్రి ఎక్కడా లోటు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. మండలాలో ఎంపిక చేసిన పైలట్ గ్రామాలలో గ్రౌండింగ్ పూర్తి చేసి బేస్మెంట్ వరకు నిర్మించిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి లక్ష రూపాయల ఆర్థిక సహాయం కూడా అందిందని అన్నారు. ఇప్పటి వరకు పెద్దపల్లి జిల్లాలో 168 లబ్ధి దారులు బేసిమెంట్ నిర్మాణం చేసిన లబ్ధి దారులను ప్రతిపాదించగా ప్రభుత్వం నుండి 100 మంది లబ్ధి దారులకు ఒక్కరికీ 1 లక్ష రూపాయల చొప్పున జిల్లాకు 1 కోటి రూపాయలు విడుదల అయ్యాయని, మిగతా లబ్ధి దారులు పనులు ప్రారంభించాలని తెలిపారు.ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ప్రజలు ప్రభుత్వం అందించే 5 లక్షల రూపాయలలో నాణ్యమైన ఇంటి నిర్మాణం చేసుకోవాలని, పేదలు ఇంటి నిర్మాణాన్ని కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ,10 సంవత్సరాల గత ప్రభుత్వ హయాంలో ప్రజలు పడిన ఇబ్బందులు గమనించి ప్రజా ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్ల అందించాలని, లక్ష్యంతో 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని , ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. గతంలో 2004 నుంచి 2014 మధ్యలో సుమారు 23 లక్షల ఇందిరమ్మ ఇండ్ల కట్టించామని,ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇంటి నిర్మాణానికి ఎటువంటి నిబంధనలు లేవని, 400 చదరపు అడుగులు తగ్గకుండా స్థలంలో ఒక బాత్ రూమ్, ఒక కిచెన్ ఉండేలా నిర్మాణం చేసుకోవాలని తెలిపారు.పేదలకు 4 విడత లలో ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయం అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు వేసిన తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు , ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే సారి 20 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేశామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచితంగా బస్సులలో ప్రయాణం వంటి పథకాలను అమలు చేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొదటి సంవత్సరంలోనే 56 వేల ఉద్యోగాలను కల్పించామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను సైతం పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని తెలిపారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు భారీగా పెంచామని అన్నారు. గతంలో ప్రభుత్వాలు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పేదల అభివృద్ధికి కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ బి.గంగయ్య, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తహసీల్దార్, ఎంపీడీఓ., ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని పలు గ్రామాలలో ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి సుడిగాలి పర్యటన



నిజాంపట్నం (జనం రిపోర్టర్) :నిజాంపట్నం ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి మండలంలోని శుక్రవారం పలు గ్రామాలలో పర్యటించారు. ఆయా గ్రామాలలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ హామీ పథకం ఉపాధి పనులను పరిశీలించారు. పనులు చేస్తున్నటువంటి కూలీలకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మరియు వారికి ఆమె మజ్జిగ ప్యాకెట్లను తెప్పించి పంపిణీ చేశారు. మరియు ప్రజ్ఞం గ్రామం చెక్క వారి పాలెం గ్రామ ప్రజలకు త్రాగునీరు సరిపోవక పోవటం వలన అదనంగా కొత్తగా ఏర్పాటు చేసిన బోర్లను పరిశీలించారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి డి సుబ్బారావు ఉన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లునమోదు చేసుకోండి.



(జనం రిపోర్టర్) :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పొన్నూరు పట్టణ తెదేపా కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా భర్త పెన్షన్ పొందుతూ చనిపోతే ఆ పెన్షన్ భార్యకు వర్తిస్తుంది. ఈ పెన్షన్లు ఇప్పటివరకు 89,786 మందికి రాష్ట్రవ్యాప్తంగా వర్తింపజేయడం జరిగింది. అలాగే పొన్నూరు పట్టణంలో 2023 అక్టోబర్ నెల నుండి ఇప్పటివరకు 88 మంది నమోదు చేసుకోవడం జరిగింది. ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే కూటమి నాయకులు, కార్యకర్తలు వారి వార్డు సచివాలయంలో నమోదు చేయించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో మందికి మేలు చేస్తుంది. సీఎం నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క లబ్ధిదారుడు లబ్ధి పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో తానికొండ లక్ష్మీనారాయణ చౌదరి, పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, పొన్నూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫైరోజ్ ఖాన్, %జుశ%-కౌన్సిలర్లు యరసాని శ్రీరామ మూర్తి, షేక్ బాజీ సాహెబ్, అనిశెట్టి వీరబాబు, ఎద్దు సోంబాబు, లక్ష్మణస్వామి (బాబు) తదితరులు పాల్గొనడం జరిగింది.

## 28న ఏ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం ఆహ్వానం




మడకశిర (జనం రిపోర్టర్) :ఈ నెల 28వ తేదీన అమరాపురం రోడ్ లో ఉన్న ఏ వి ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఏపీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం కు అధ్యక్షులుగా ఆనందంగారెడ్డి,ఏ శ్రీనివాసులు రేకులకుంట హనుమంత రాయుడు,మరియు అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు తో పాటు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి నారాయణ,ఉపాధ్యక్షుడు కే వీ రమణ, జిల్లా అధ్యక్షులు గంటల నారాయణరెడ్డి పాల్గొంటారు ప్రధాన అంశంగా రాయలసీమ ప్రాంతం తో పాటు నెల్లూరు ప్రకాశం శ్రీకాకుళం లాంటి ప్రాంతాల్లో కూడా చాలా మండలాల్లో గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యను కూడా పరిష్కరించలేని పరిస్థితి ఆంధ్ర ప్రదేశ్ లో ఉంది ప్రభుత్వాలు యొక్క పనితీరు ఏపీ అంటే అమరావతి పోలవరం హైవే రోడ్స్ వీటి చుట్టూ తిప్పుతూ రాష్ట్ర ప్రజల్ని మోసగిస్తున్నటువంటి ప్రభుత్వాలు స్పందించే విధంగా ఒత్తిడి తీసుకురావాలని అందుకు సంబంధించి అన్ని ప్రాంతాలలో ప్రజలు రైతులు కూడగట్టి పెద్ద ఎత్తున ఉద్యమం సమావేశం నిర్వహించడం ఇందులో ప్రధానంగా పూర్తిగా వెనుకబడిన ప్రాంతం రాయలసీమ కాబట్టి రాయలసీమలో ఉన్న ప్రాజెక్టు అన్ని పూర్తి చేసే విధంగా బడ్జెట్లో కేటాయించాలని కేటాయింపు తో పాటు ఆ బడ్జెట్ విడుదల చేసి ప్రాజెక్టు పనులను ప్రారంభించాలని ప్రాజెక్టులతో పాటు పిల్ల కాలువలు పొలాల పంటలకు కాలువలు ఏర్పాటు చేయాలని ప్రధాన అంశంగా చర్చించటం వీటితోపాటు హంద్రీనీవా కాలువ వెడల్పు చేయాలని ఈ ప్రాంతంలో రిజర్వులు ఏర్పాటు చేయాలని వంద టీఎంసీలు నీళ్లు ఈ ప్రాంతాలకు వచ్చే విధంగా పోరాడాలని టీవీఎస్ షోరూం మంజునాథ్ చేతుల మీదుగా ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ శ్రీనివాసులు నాయకులు రేకులకుంట హనుమంత రాయుడు వసీం బేగ్,అంజలి, చౌదరెడ్డి, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు

## భూ హక్కుల పై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన.....-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 25. భూ హక్కుల పై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం కాల్వశ్రీరాంపూర్ మండలంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పిల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని, 9 లక్షల 24 వేల పెండింగ్ సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు.చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాధా బైనామా పట్టా లభిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్ళలో సాధా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న లిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు.భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దపెల్లి నియోజకవర్గం లో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల ,ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య , తహసిల్దార్ జగదీశ్వర్ , రైతులు, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పని గంటల పెంపుదలను
## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను తిప్పికొట్టండి.....
## టియుసిఐ తెలంగాణ
## రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్....




రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 25. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా గోదావరిఖనిలో 139వ. మేడే పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ మాట్లాడుతూ, దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం ఏడు కోట్ల మందికి మాత్రమే ఉద్యోగ, సాంఘిక భద్రత, తగిన వేతనాలు అందుతున్నాయన్నారు. మిగతా 40 కోట్ల శ్రమజీవులకు సరిపడా వేతనాలు, జీవనభద్రత లేదన్నారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 15 చట్టాలను కేంద్ర ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా ఆమోదించి, అమలు చేయాలని చూడడం వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారబోతున్నారని ఆరోపించారు.మేడే స్ఫూర్తితో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం కోసం, ఉద్యోగ, సామాజిక భద్రత కోసం పోరాడాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను నిలుపుదల చేయాలని, పనిగంటల పెంపుదలను వ్యతిరేకిస్తూ జిల్లాలో 139వ. మేడే జరుపుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రయ్య గూడూరి వైకుంఠం, మార్త రాములు,తూళ్ల శంకర్, ఇనుగాల రాజేశ్వర్, రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలు నిర్వహించే దమ్ము కాంగ్రెస్ పార్టీకి లేదు
## హామీల అమలులో కాంగ్రెస్ పూర్తిగా విఫలం
## పహాల్గామ్ దాడికి ప్రతి కారం తీర్చుకుంటాం
## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగాళా లక్ష్మీకాంతరెడ్డి



ఆత్మకూరు/ వనపర్తి జిల్లా ప్రతినిధి/ (జనం రిపోర్టర్) :హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు వెళ్లే దమ్ము, ధైర్యం లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లాదేశ్ కాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఆత్మకూరు పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బంగాళా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన



వాగ్దానాలను అమలు చేయడంలో చేతులెత్తేసిందని ఆరోపించారు. ఆరు గ్యారంటీలు అమలు చేయలేక ప్రజలతో నానాటికి ఆ పార్టీ చీత్కారానికి గురవుతుందన్నారు. గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజలను ఆ పార్టీ మోసం చేసిందన్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఆత్మకూరు మండలంలో బిజెపి పార్టీ అన్ని స్థానాలను అష్టగతం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ దిశగా కార్యకర్తలకు పార్టీ అభివృద్ధిపై కార్యకర్తలకు దిశా నిర్దర్శించేసినట్లు తెలిపారు.పహల్గామా దాడి ఈ దేశం పైన జరిగిన దాడిగా తాము భావిస్తున్నామన్నారు. కేంద్రంలోని ప్రధాని మోడీ సారథ్యంలో దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించారు. భూభారతి చట్టంపై ఆయన మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం లో భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాలు ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. భూభారతి అవగాహనపై ప్రతిపక్షాలకు ఆహ్వానం పలికి స్టేజి మీదకి కాంగ్రెస్ కార్యకర్తలు పిలవడం ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలు మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల వరి ధాన్యాన్ని కొని మద్దతు ధర బోనస్ ఒకేసారి రైతు అకౌంట్లో వెయ్యాలని డిమాండ్ చేశారు. ఆత్మకూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో గత ఐదు రోజులుగా ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతులతో తేమ పేరు చెప్పి అధికారులు ధాన్యాన్ని కొనడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమో ఉన్నా సరే ధాన్యాన్ని కొనాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ తో పాటు స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు



చొప్పదండి (జనం రిపోర్టర్) :పంట దాన్యం నిల్వలకు రైతుల సౌకర్యార్థం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లోని స్థలాన్ని పై అధికారులతో మాట్లాడి కేటాయించినందుకు గాను రైతులు కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డు లో రైతుల సౌకర్యార్థం ధాన్యం కుప్పలను పోసుకోవడానికి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు లో స్థలం వినియోగించుకోవడానికి పర్మిషన్ ఇప్పిచ్చినందుకు చొప్పదండి రైతులు హర్షం వ్యక్తం చేస్తూ నేడు వ్యవసాయ మార్కెట్ యార్డు లో చొప్పదండి నియోజక వర్గ శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తురి మహేష్ మాట్లాడుతూ....24 గంటలు రైతుల మేలు గురించే ఆలోచించే నాయకుడు మన ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం అని అన్నారు.రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని,కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వమని అన్నారు.అలాగే చొప్పదండి మార్కెట్ యార్డు ను మేడిపల్లి సత్యం సూచనల మేరకు తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ మార్కెట్ యార్డు గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మేము ముందుకు సాగుతున్నామని మహేష్ అన్నారు. కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిలుక సంజీవ్, కొత్తపెల్లి నవీన్ కుమార్,జక్కుల అనిల్ పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, పత్తిపాక నరేష్,చుప్ప శ్రీనివాస్,రైతులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు



మొగల్తూరు ఏప్రిల్ 25 జనం రిపోర్టర్: స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో దివంగత కూరగాయల వ్యాపారస్తుడు ముక్కు ఆంజనేయులు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ఓం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మజ్జిగ చలి వేంద్రం ను శుక్రవారం సర్పంచ్ మేరీ ప్రారంభించారు. అనంతరం గ్రామ ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో నీటి సంఘం ఉపాధ్యక్షుడు ముక్కు పుల్లయ్య నాయుడు, పెంకె.రామకృష్ణ, దేశింశెట్టి శ్రీను, ముక్కుగిరి, దూసనపూడి.రాజు, దొంగ కనకం, కాసాని చినబాబు తదితరులు పాల్గొన్నారు

## డి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో మహనీయులు
## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జయప్రద చేయండి



గుడిబండ (జనం రిపోర్టర్) :మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ నందు మడకశిర డి హెచ్ పి ఎస్.ఎం ఆర్ హనుమంతు ఆధ్వర్యంలో నిర్వహించిన 134వఅంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ఆహ్వాన పత్రిక శుక్రవారం ప్రెస్ క్లబ్ లో అందజేశారు జయంతి ఉత్సవాలకు పురస్కరించుకొని 30 ఏళ్లగా ఎస్సీ వర్గీకరణ విశేషంగా కృషి చేసిన వారికి మరియు ప్రజాసేవ చేస్తున్న సామాజిక కార్యకర్తకు అంబేద్కర్ గారి 134 జయంతి వేడుకలు పురస్కరించుకొని అంబేద్కర్ సేవ పరిష్కారం ప్రధానోత్సవం కార్యక్రమాన్ని మడకశిరలో 29వ అంబేద్కర్ సర్కిల్ నందు తలపెట్టినాము జ్ఞాన వంతులువిద్యావంతులు రాజకీయ నాయకులు పాత్రికేయులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని.డి హెచ్ పి ఎస్ ఎం ఆర్ హనుమంతు,ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెస్ రఘు,ఏపీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు టి ఆర్ అంజప్ప,బిజెపి ఎస్సీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఏపీ ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి రవి,కోరారు.దళిత సీనియర్ నాయకుడు బిహెచ్ రాయుడు,పాత్రికేయులు రంగనాథ్, శివన్న, అంజనరాయుడు,శేఖర్,నగేష్, గుడిబండ ప్రెస్ క్లబ్ లో ఆహ్వాన పత్రికను స్వీకరించారు



# మాజీ వీఆర్వో మృతి

మొగల్తూరు ఏప్రిల్ 25 జనం రిపోర్టర్: కేపీపాలెం వీఆర్వో గా సేవలందించిన గురుజు వీర వెంకట సత్యనారాయణ (72) శుక్రవారం మొగల్తూరు పంచాయతీ పరిధి పడమటి పాలెం లోని అయన స్వగృహం లో మృతి చెందారు, ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు. మునసబు గానూ, అనంతరం వీఆర్వో గా రెవెన్యూ శాఖలో విధులు నిర్వహించి రైతులకు, పేదలకు సహాయపడేవారు. వీర వెంకట సత్యనారాయణ మృతికి పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు సంతాపం తెలిపారు.

## ప్రభుత్వ సమగ్ర వైద్యశాల గుంటూరు నందు ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అంతర్జాతీయ బ్రెయిన్ స్ట్రోక్ దినోత్సవం సందర్భంగా”



గుంటూరు (జనం రిపోర్టర్) : చెక్ బీపీ స్టాప్ స్ట్రోక్ “ అనే ఒక క్యాంప్ ని కండక్ట్ చేశారు. దీనిలో భాగంగా పట్టణంలోని వివిధ ప్రదేశాల్లో ప్రజలకు రోగులకు బిపి మరియు షుగర్ చెక్ అప్ చేశారు. జిజిహెచ్ గుంటూరు నందు కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది వీరి యొక్క శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి జిఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ . సుందరాచారి సూపర్నెంట్ డాక్టర్ ఎస్.ఎస్వీ.రమణ ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ పి విజయ ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ మెంబర్ అయిన డాక్టర్ అరుణ డాక్టర్ బిందు నర్మదాడాక్టర్ భార్గవి దేవి మరియు సిబ్బంది పాల్గొన్నారు

## బిఆర్ఎస్ రజతోత్సవ
## మహా సభ వేళ ట్రాఫిక్ మళ్ళింపు రూటు

హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :ప్రయాణికులకు మరియు వాహనదారులకు పోలీస్ వారి విజ్ఞప్తిఇందుమూలముగా ప్రయాణికులకు మరియు వాహనదారులకు తెలియాజేయునది ఏమనగా తేది 27-04-2025 రోజున ఎల్కతుర్తి గ్రామం మరియు మండలములో భారత రాష్ట్ర సమితి పార్టి యొక్క రజతోత్సవ మహా సభ ఉన్నది.మధ్యాహ్నం 12.00 గంటల నుండి మొదలయి రాత్రి 12.00 గంటల వరకు జరుగుతుంది. ఇట్టి సమయములో ట్రాఫిక్ ఆంక్షలు విధించనైనది.ఇట్టి సమయములో ప్రయాణికులకు మరియు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా దారి మల్లించనైనది. ప్రయాణికులు మరియు వాహనదారులు ఈ క్రింద సూచించిన దారులలో ప్రయాణించి సహకరించగలరు. కావున మళ్ళించినా దారిలో ప్రయాణికులు మరియు వాహనదారులు వెళ్లి పోలీస్ వారికి సహకరించగలరని పోలీస్ వారి విజ్ఞప్తి.దారి మళ్ళింపులు కరీంనగర్ నుండి హన్మకొండ, వరంగల్ వయా పర్కాల్ క్రాస్ రోడ్ హుజురా బాద్ ఉప్పల్, కమలాపూర్, అంబాల,ముచ్చర్ల క్రాస్ రోడ్ నూతనంగా వేసిన రోడ్ నుండి ఓ ఆర్ ఆర్,వరంగల్, హన్మకొండ నుండి కరీంనగర్.వయా హన్మకొండ, ముచ్చర్ల క్రాస్ రోడ్ నూతనంగా వేసిన రోడ్ నుండి ఓ ఆర్ ఆర్ అంబాల, కమలాపూర్, ఉప్పల్, పర్కాల్ క్రాస్ రోడ్ హుజురాబాద్, కరీంనగర్. సిద్దిపేట నుండి హన్మకొండవయా సిద్దిపేట, జనగాం, హన్మకొండ.హన్మకొండ నుండి సిద్దిపేట వయా హన్మకొండ, జనగాం, సిద్దిపేట.హుస్నాబాద్ నుండి హన్మకొండవయా హుస్నాబాద్, తరిగొప్పుల, హన్మకొండ హన్మకొండ నుండి హుస్నాబాద్ వయా. హన్మకొండ, జనగాం, సిద్దిపేట.హుస్నాబాద్ నుండి హన్మకొండ వయా ముల్కనూర్, కొత్తకొండ,వేలేరు, మల్లికుదుర్ల, క్యాతంపల్లి,పెద్దపెండ్యాల, హన్మకొండ. హన్మకొండ నుండి హుస్నాబాద్వయా: హన్మకొండ, పెద్దపెండ్యాల, క్యాతంపల్లి, మల్లికుదుర్ల, వేలేరు, కొత్తకొండ,ముల్కనూర్. మీదుగా వాహనాలను మల్లించడం జరుగుతుందని ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ వెల్లడించారు

## హైదరాబాద్‌లోని కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సంస్థ
## యన్ఎస్ఐసి తో కిట్స్ వరంగల్ కు మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ఎం.ఓ.యూ




హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :హైదరాబాద్ తెలంగాణకు చెందిన యన్ఎస్ఐసితో ఒప్పందం కుదుర్చుకుంది, హైదరాబాద్ క్యాంపస్‌లోని యన్ఎస్ఐసిలో జరిగిన సంతకాల కార్యక్రమంఈ ఒప్పందం నూతన పరిశోధనలకు, నిర్మాణ సామర్థ్య నైపుణ్యాన్ని ప్రోత్సహించే సాంకేతిక విద్య వంటి పలు సేవల అభివృద్ధికి తోడ్పడుతుంది అని హైదరాబాద్‌లోని యన్ఎస్ఐ సి నుండి జిఎం సెంటర్ హెడ్, యన్ కె.సుబ్రమణి మరియు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి, సంయుక్తంగా ప్రకటించారుఈరోజు,కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్ కిట్స్ డబ్ల్యూవారు హైదరాబాద్‌లోని యన్ఎస్ ఐ సి క్యాంపస్‌లో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ -యన్ ఎస్ ఐ సి హైదరాబాద్‌తో అవగాహన ఒప్పందం ఎంఓయు కుదుర్చుకుంది.ఇది భారత ప్రభుత్వ సంస్థ యన్ ఎస్ ఐ సితో ఒక అవగాహన ఒప్పందం ఎం.ఓ.యూ పై యన్ఎస్ఐసి నుండి జీఎం సెంటర్ హెడ్,యన్ కె. సుబ్రమణి మరియు యన్ ఎస్ఐసి మేనేజర్ ముత్తుకుమరన్ సంతకం చేసినరని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ అనేది భారతదేశంలోని ఇండస్ట్రీస్ మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రతిష్టాత్మక సంస్థ.కిట్స్ వరంగల్ ఎంఓయు లు మరియు ఇంటర్న్‌షిప్‌లు ఇన్‌ఛార్జ్ ప్రొఫెసర్ జి. రఘోత్తమ్ రెడ్డి ఐ3సి ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ సునీల్ కుమార్‌లు యన్ ఎస్ ఐ సి నుండి జిఎం సెంటర్ హెడ్, యన్ కె.సుబ్రమణి మరియు యన్ ఎస్ ఐ సి మేనేజర్ ముత్తుకుమరన్ సంతకం చేసిన అవగాహన ఒప్పందాన్ని సంయుక్తంగా మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఈ అవగాహన ఒప్పందం విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌లు, ఫ్యాకల్టీ నిపుణుల చర్చ, పరిశోధన సహకారం, ఫ్యాకల్టీ అభివృద్ధి




కార్యక్రమాలు, మరియు శిక్షణ %డ% నియామకాలపై దృష్టి సారిస్తుందని హైదరాబాద్‌లోని జిఎం సెంటర్ హెడ్, ఎం.కె సుబ్రమణి తెలిపారు. ఇది అధిక ప్యాకేజీ ఉపాధి కోసం విద్యార్థి సంఘంలో ఆవిష్కరణ, వ్యవస్థాపకత మరియు సామర్థ్య నిర్మాణాన్ని ప్రోత్సహిస్తుంది అని తెలిపారు.ఈ చొరవ మరియు ఒక ఎం.ఓ.యూ మార్పిడి కోసం సహకరించన హైదరాబాద్‌లోని యన్ ఎస్ ఐ సి సెంటర్ హెడ్, జిఎం మేనేజర్‌కు కిట్స్ వరంగల్ ఎం.ఓ.యూ లు మరియు ఇంటర్న్‌షిప్‌లు ఇన్‌ఛార్జ్ ప్రొఫెసర్ జి. రఘోత్తమ్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అధ్యాపక సభ్యులు మరియు విద్యార్థుల ప్రయోజనం కోసం మేము విద్యార్థుల వర్క్‌షాప్‌లు, సమావేశాలు, సెమినార్లు, అతిథి ఉపన్యాసాలు మరియు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తాము. ప్రత్యక్ష ప్రాజెక్టులను రూపొందించడానికి పరిశోధనా పండితులు మరియు విద్యార్థుల ప్రయోజనం కోసం ఈ అద్భుతమైన అవకాశం లభించినందుకు మేము చాలా కృతజ్ఞులంఅని తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి. కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి, మరియు అదనపు కార్యదర్శి హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, హైదరాబాద్‌లోని కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సంస్థ యన్ ఎస్ ఐ సి వారితో ఎం.ఓ.యూ కుదుర్చుకున్ననందు కు గాను ప్రిన్సిపల్ గారిని, కిట్స్ వరంగల్ ఐ3సి అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్ ఎం.ఓ.యూ లు మరియు ఇంటర్న్‌షిప్‌లు ఇన్‌ఛార్జ్ ప్రొఫెసర్ జి. రఘోత్తమ్ రెడ్డి, ఐ3సి ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ సునీల్ కుమార్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ పిఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరాచారి, డీన్‌లు, అన్ని హెడ్‌లు, పాల్గొన్నారు.

